ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 2 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 13 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



సైబర్ నేరాలలో
## రష్యా అగ్రస్థానం
### 10వ స్థానంలో భారత్
### వరల్డ్ సైబర్ క్రైమ్ ఇండెక్స్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం):పెరుగుతున్న సైబర్ క్రైమ్, సైబర్ నేరాలు మోసాలపై సర్వే ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రపంచ వ్యాప్తంగా సైబర్ క్రైమ్ నిపుణులు ఓ సర్వే నిర్వహించగా.. సైబర్ నేరాల విషయంలో రష్యా అగ్రస్థానంలో ఉండగా.. భారతదేశం సైబర్ నేరాలలో 10వ స్థానంలో ఉంది. ఇక్కడ ముందుగునే రుసుములు చెల్లింపులు జరిపించడం చేసే మోసాలు ఎక్కువగా జరగుతున్నాయని తాజా అధ్యనంలో వెల్లడైంది. అంతర్జాతీయ పరిశోధకుల బృందం 'వరల్డ్ సైబర్ క్రైమ్ ఇండెక్స్'ని విడుదల ..మిగతా 2లో



### వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా
## మారేపల్లి సుధీర్ కుమార్
### పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కెసిఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం): అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడిన బీఆర్ఎస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుని పునర్ వైభవాన్ని చాటుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా నాన్చుతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి విషయంలో పార్టీ కీలక నిర్ణయం వెల్లడించింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఅర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీకి విధేయుడిగా అధినేత తో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు పార్టీ నేతలతో చర్చించిన అనంతరం సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా అనూహ్యంగా ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఇప్పటికే ఉమ్మడి ..మిగతా 2లో

### కేసీఆర్ పనిపట్టేందుకు
# తుపాకీ రెడీ
### ఒక్క తూటాతో ఖేల్ ఖతం: రేవంత్ సంచలనం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమనేలా వుంది. ఈ ఇద్దరు నేతల మధ్య రాజకీయ వైరం ఈనాటిది కాదు... చాలాకాలంగా నువ్వెంత అంటే నువ్వెంత అనేలా పొలిటికల్ ఫైట్ సాగుతోంది. కేసీఆర్ సర్కార్ ఓటుకు నోటు కేసులో రేవంత్ ను అరెస్ట్ చేయడంతో వీరి మధ్య రాజకీయ వైరం కాస్త వ్యక్తిగత స్థాయికి చేరుకుంది. తన ఒక్కగానొక్క కూతురు పెళ్లి సమయంలోనూ రేవంత్ జైల్లో వుండాల్సి వచ్చింది. ఇది రేవంత్ మనసును తీవ్రంగా గాయపర్చిందని... తనను ఇంత మనోవ్యధకు గురిచేసిన కేసీఆర్ పనిపట్టాలని ఆనాడే నిర్ణయించుకున్నాడని ఆయన ఆయన సన్నిహితులు చెబుతుంటారు. అనుకున్నట్లుగానే బిఆర్ఎస్ ను ఓడించి కేసీఆర్ ను గద్దెదించారు రేవంత్ రెడ్డి. ఇంతటితో రేవంత్ గేమ్ ముగియలేదు... కేసీఆర్ ను దించిన ముఖ్యమంత్రి పీఠాన్ని తాను అధిరోహించాడు. తనను ఎలాగైతే అధికారాన్ని అడ్డం పెట్టుకుని ముప్పుతిప్పలు పెట్టారో అదే అనుభవాన్ని కేసీఆర్ కు రుచిచూపించాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే కాళేశ్వరంలో జరిగిన అవినీతి, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుని స్వయంగా రేవంత్ హ్యాండిల్ చేస్తున్నట్లు సమాచారం. ఎలాగైనా కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబసభ్యులు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులతో ఊచలు లెక్కపెట్టించాలన్నది సీఎం రేవంత్ లక్ష్యమని... తాము కూడా అదే కోరుకుంటున్నామని కొందరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. తాజాగా ప్రముఖ జాతీయ మీడియా సంస్థలో ప్రసారమయ్యే ఆప్ కి అదాలత్ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాఖ్యాత రజత్ శర్మ తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ..మిగతా 2లో



## రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు
### రాముడికి బరాబర్ మొక్కుదాం..
### తెలంగాణ సీఎం మైక్ వీరుడు
### ఏది పడితే అది మాట్లాడుతాడు
### పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది కేసీఆర్
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం): శ్రీరాముడితో మనకు పంచాయితీ లేదు.. ఎందుకంటే రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు. రాముడికి బరాబర్ మొక్కుదాం.. కానీ బీజేపీని మాత్రం పండబెట్టి తొక్కుదాం.. ఓడిద్దాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపోళ్లకు ఎందుకు ఓటేయాల్నో నాకు తెల్వదు. 10 ఏండ్లలో అన్ని పిరం చేశారు మోదీ. ఇవాళ దేశంలో మోదీని ప్రియమైన ప్రధాన మంత్రి అంటలేరు.. పిరమైన ప్రధాని అంటున్నారు. మోదీకి ఎందుకు ఓటేయాలి..? మన ఐదు మండలాలను గుంజుకున్నందుకా..? భద్రాద్రి రామున్ని పట్టించుకోనందుకా..? కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వనందుకా..? పాలమూరు %--% రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయో హెూదా ఇవ్వనందుకా..? ఐటీఐఆర్ రద్దు చేసినందుకా..? నవోదయ పాఠశాలలు, మెడికల్ కాలేజీలు ఇవ్వనందుకా..? ఎందుకు ఓటు వేయాలి. ఈ పదేండ్లలో తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పి ఓటు అడగాలి అని ..మిగతా 2లో

### బెంగళూరు రామేశ్వరం కేఫ్
## కేసులో పురోగతి
### పేలుడు నిందితులు
### ఇద్దరూ అరెస్ట్
### టోపీ ఆధారంగా పట్టుకున్న ఎన్ఐఎ



బెంగళూరు, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం): :రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఇద్దరు ప్రధాన నిందితులను తాజాగా జాతీయ దర్యాప్తు సంస్థ అదుపులోకి ..మిగతా 2లో

### తెలంగాణకు 8.5
## ఏపీకి 5.5 టీఎంసీలు
### ఇరు రాష్ట్రాలకు 14 టీఎంసీలు కేటాయింపు
### సాగర్ జలాలపై కేఆర్ఎంబీ కీలక నిర్ణయం
### వేసవి కాలంలో తాగు నీటి కోసం నీటి కేటాయింపు



హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం): వేసవి కాలంలో తాగు నీటి కోసం నీటి కేటాయింపు అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు చర్చించాయి. ఈ నీటి కేటాయింపులపై కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశమైంది. నాగార్జున సాగర్ లోని 14 టీఎంసీలను ఇరు రాష్ట్రాలకు ఈ కమిటీల కేటాయించింది. తెలంగాణకు 8.5 టీఎంసీలు, ఏపీకి 5.5 టీఎంసీల నీటిని కేఆర్ఎంబీ ..మిగతా 2లో

### పాలమూరు ఎంపీ స్థానం
## బిజెపి గెలుపు తథ్యం
### ఎంపీ అభ్యర్థి డీకే అరుణ
### డీకే అరుణ భారీ మెజార్టీతో గెలుపు ఖాయం: కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి



బూత్ స్థాయి శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న మహబూబ్ నగర్ ఎంపీ బిజెపి అభ్యర్థి డీకే అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి

మహబూబ్ నగర్, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడంలో ఏమాత్రం ప్రమాణం లేదని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ సమీపంలోని అప్పన్నపల్లిలో గల వైట్ హౌస్ కన్వెన్షన్ సెంటర్ లో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి బూత్ సమ్మేళనం , ఆపై స్థాయి నాయకుల సమావేశానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ..మిగతా 2లో



### ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య
## ఉద్రిక్తత
### 48 గంటల్లో నేరుగా
### ఇజ్రాయెల్‌పై దాడి చేసే అవకాశం
### ఇరాన్ సుప్రీం లీడర్
### సలహాదారు ప్రకటన

హమాస్, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం): హమాస్-ఇజ్రాయెల్ మధ్యం యుద్ధం మరింత ఉద్రిక్తంగా మారనుంది. రానున్న 48 గంటల్లో నేరుగా ఇజ్రాయెల్ పై దాడి చేసే అవకాశం ఉందని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలా ఖమేనీ సలహాదారు ప్రకటించారు. ఈ నేపథ్యంలో భారత ప్రజలకు ..మిగతా 2లో



### దేశం బాగుండాలంటే
## మోడీని గెలిపించాలి
### కరోనా నుంచి మనల్ని ఆదుకున్నాం
### ఉచిత బియ్యం మరో ఐదేళ్లు ఇస్తాం
### పేదలకు ఎల్పీజీ సిలిండర్లు ఇస్తుంది బీజేపీనే
### బీజేపీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి
### ఈ నెల 19న కిషన్ రెడ్డి నామినేషన్
### హాజరుకానున్న కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం): దేశానికి సంబంధించిన ఎన్నికలు వచ్చేనెల జరగనున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి తెలిపారు. ఇవి దేశానికి ఎవరు ప్రధాని కావాలి, ఎవరు పరిపాలించాలి అని నిర్ణయించే ఎన్నికలని ఆయన వెల్లడించారు. మన దేశ, మన పిల్లల భవిష్యత్తు కోసం మోడీ లాంటి నేత కావాలన్నారు. ఆయన సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో ప్రచారం నిర్వహించారు. కరోనా నుంచి మనల్ని ఆదుకున్నారు మోడీ.. ఉచిత బియ్యం మరో ఐదేళ్ల ..మిగతా 2లో

# రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు

మొదటి పేజీ తరువాయి...

కేటీఆర్ డిమాండ్ చేశారు.రాముడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తామంటే వారి నిజస్వరూపం బయటపెట్టాలి. మనం యాదాద్రిని ఎంతో అద్భుతంగా నిర్మించాం. కానీ యాదాద్రిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టాలి. మోదీ దేవుడని బండి సంజయ్ అంటడు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినందుకు మోదీ దేవుడా..? మోదీ వల్లే దేశానికి భద్రత అంటడు బండి సంజయ్. ఎవరున్న ఈ దేశానికి ఇబ్బంది లేదు. కేంద్రంలో మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. మీ ఆశీర్వాదంతో 12 సీట్లు ఇస్తే మనమే చక్కం తిప్పే పరిస్థితి రావొచ్చు. మన గొంతు వినబడాలంటే పార్లమెంట్‌లో మనోడు ఉండాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మైక్ వీరుడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మైక్ పట్టుకుంటే ఆయనకు పూనకం వచ్చి.. ఏది పడితే అది మాట్లాడుతాడు అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపోళ్లకు భయపడే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డి మైక్ వీరుడు. మైకు పట్టుకుంటే ఆయనకు పూనకం వస్తుంది. ఏది పడితే అది మాట్లాడుతాడు. ఇప్పుడిప్పుడే ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపెట్టారు కాంగ్రెసోళ్లు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అన్నాడు. ఇవాళ రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ఏమైంది..? రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణం ప్రభుత్వానికి తెలివి అవగాహన లేకపోవడమే. ఇక్కడ ఫార్మా సిటీ పెట్టాలని రైతులకు మంచి పరిహారం ఇచ్చి భూసేకరణ చేశాం. అనుమతులు కూడా తెచ్చాం. ఆ కంపెనీలకు జాగ ఇచ్చి లక్షల మందికి కొలువులు తెచ్చే ఫార్మా సిటీని నడుపుకునే తెలివి లేని సన్నాసులు కాంగ్రెస్ నాయకులు. కంపెనీలు, ఫ్యాక్టరీలు, యూనివర్సిటీలు, కాలేజీలు వస్తే రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుంది.



ఫాక్స్‌కాన్ తెప్పించాం.. మే నెలలో ప్రారంభం కావాల్సిన ప్రాజెక్టు. కానీ ఇప్పటికీ ప్రారంభం కాలేదు అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలకు రేవంత్ రెడ్డి మంగళం పాడుతారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ వంద రోజుల్లో ఫ్రీ బస్సు ఒక్కటే స్టార్ట్ చేసిండు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఫ్రీ బస్సుకు మంగళం పాడుతాడు. ఈ పథకం వల్ల ఆర్టీసీకి రూ. 1400 కోట్ల నష్టం వచ్చింది. తులం బంగారం అనగానే మహిళలు సెంటిమెంట్‌కు పడిపోయి ఓట్లు వేశారు. కానీ తులం బంగారం ఇవ్వడం లేదు. ఈ విషయాలను వివరంగా చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. విద్యతోనే వికాసం వస్తుంది. వికాసం నుంచి ప్రగతి వస్తుంది. ప్రగతి నుంచి సమాజంలో సమానత్వం వస్తుందని పూలే చెప్పారు. ఆ విధంగా అంబేద్కర్, పూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు. విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. పూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు, దళిత బంధు అమలు చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కొక్క దళిత విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలబడ్డారు. ఈ దేశంలో దళితులకు ఇలా ఇంత వరకు ఎవరూ చేయలేదు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ ల్లేష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.



## ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి...

కేంద్ర విదేశాంగ మంత్రి కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే రెండు రోజుల్లో ఇరాన్ ఇజ్రాయెల్ పై మెరుపు దాడులకు దిగనుందని వాల్ స్ట్రీట్ జర్నల్ ఓ సంచలన కథనాన్ని ప్రచురించిది. ఈ విషయాన్ని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలా ఖమేనీ సలహాదారు వెల్లడించినట్లు అందులో తెలిపింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ పై ప్రత్యక్ష దాడి చేస్తే ఎదురయ్యే పర్యవసానాలపై చర్చలు ఇరాన్ చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ పై ఏ తరహాలో దాడులు చేయాలి, ఏఏ ప్రాంతాలపై దాడులు చేయాలి, ఏ సమయంలో దాడులు చేయాలనే పూర్తి ప్లాన్ ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలా ఖమేనీ ఎదుట రెడీగా ఉన్నట్లు వెల్లడించింది. దీంతో ప్రపంచ దేశాలు ఇరాన్ తీసుకున్న నిర్ణయానికి ఒక్కసారిగా షాక్ కి గురయ్యారు. ఇరాన్ తీసుకున్న నిర్ణయంతో మరోసారి మిడిల్ ఈస్ట్ లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. దీంతో భారత్ అప్రమత్తమైంది. ఇరాన్, ఇజ్రాయెల్ కు భారతీయులు ప్రయాణించవద్దని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ సూచనలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ప్రజలు ఈ సూచనలు పాటించాలని తెలిపింది. ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ లో నివసిస్తున్న భారతీయ పౌరులు సమీపంలోని భారత రాయబార కార్యలయాలను సంప్రదించాలని కోరింది. అక్కడి కార్యాలయాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించింది. అత్యవసరమైతే తప్పితే ఇరు దేశాల్లోని భారతీయులు భయటకు వెళ్లవద్దని హెచ్చిరించింది. మరో అమెరికా కూడా అప్రమత్తమై పలు చర్యలు చేపడుతోంది.




## బెంగళూరు రామేశ్వరం కేఫ్ కేసులో పురోగతి

మొదటి పేజీ తరువాయి...

తీసుకుంది. బాంబర్ ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్, సూత్రధారి అబ్దుల్ మతీన్ తాహాను అరెస్టు చేసింది. పేలుడు జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్నవారు అస్సాం, పశ్చిమ్ బెంగాల్‌లో తలదాచుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. నిందితులిద్దరినీ ఓ క్యాప్ పట్టించింది. దానిని కొనడానికి వెళ్లినప్పుడు సీసీటీవీలో రికార్డయిన దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు. వీరు తరచూ సిమ్ కార్డులు మార్చుతూ అండర్‌గ్రౌండ్‌కు వెళ్లేదుకు యత్నించినప్పటికీ.. ఎన్ఐఏ రాడార్ నుంచి వారు తప్పించుకోలేకపోయారు. పేలుడుకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న నిందితుడు మల్నాడు ప్రాంత వాసి అని ఇప్పటికే దర్యాప్తు సంస్థ గుర్తించింది. గతంలో శివనసముద్రం, గుండ్లుపేట, తమిళనాడులోని కృష్ణగిరి అటవీ విభాగంలో కొందరు యువకులకు ఆయుధాల వినియోగంపై శిక్షణ ఇచ్చాడని పేర్కొంది. మార్చిలో బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడ్డారు. ఈ కేసును కర్ణాటక హోంశాఖ ఎన్ఐఏకు అప్పగించింది. నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. అతడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు? బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అనుమానితులను విచారించారు. బాంబర్ కెఫేలో అనుమానాస్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడపెట్టి హడావుడిగా వెళ్లినట్లు సీసీ కెమెరా చిత్రాల ద్వారా గుర్తించారు. ఈ క్రమంలో ఐదు కిలోమీటర్ల పరిధిలోని వందల కొద్దీ సీసీ కెమెరాల దృశ్యాలను విశ్లేషించారు. టోపీ ధరించిన వ్యక్తి నోటికి మాస్కు కట్టుకుని నల్లబూట్లు, అదే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. దీంతో టోపీ ఆధారంగా పోలీసులు వేట మొదలుపెట్టడంతో.. వారు కొనుగోలు చేస్తున్నప్పటి దృశ్యాలు దర్యాప్తు బృందం చేతికి చిక్కాయి. దీంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.

## సైబర్ నేరాలలో రష్యా అగ్రస్థానం

మొదటి పేజీ తరువాయి...

చేసింది. ఇది దాదాపు 100 దేశాలపై పరిశీలన చేస్తుంది. క్రెడిట్ కార్డ్ దొంగతనం, స్కామ్‌లతో సహా అనేక రకాల సైబర్ నేరాల ప్రకారం కీలక హాట్‌స్పాట్‌లను గుర్తిస్తుంది. ఇందులో వివిధ విభాగాల్లో సైబర్ నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించింది. ఈ సర్వే ద్వారా పరిశోధకులు, వర్చువల్ ప్రపంచంలోని ప్రధాన నేరాలను పరిగణలోకి తీసుకోవాలని సైబర్ నేరాలు ఎక్కువగా ఏ దేశాల్లో జరుగుతున్నాయో ఆ దేశాల పేర్లను ఇవ్వాలని ప్రపంచ పరిశోధకులు నిపుణులకు సూచించారు. పరిశోధకులు గుర్తించిన కీలక వర్గాలు %--% మాల్వేర్ వంటి సాంకేతక ఉత్పత్తులు, సైబర్ దాడులు, రాన్సమ్ వేర్ దోపిడీ, హ్యాకింగ్, డేటా , జాయింట్ ఖాతాలు, క్రెడిట్ కార్డ్‌లతో సహా గుర్తింపు దొంగతనం వంటి సాంకేతిక ఉత్పత్తులు , సేవలు, ముందస్తు రుసుము మోసం వంటి మోసాలు, చట్టవిరుద్ధమైన వర్చువల్ కరెన్సీ కూడిన మనీలాండరింగ్ ఉన్నాయి. తాజా పరిశోధనలో గుర్తించిన అంశాలు ఇవే.. టాప్ 10 దేశాల్లో.. రష్యా అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఉక్రెయిన్, చైనా, అమెరికా, నైజీరియా, రొమేనియా ఉన్నాయి. పరిశోధన ప్రకారం, ఉత్తర కొరియా ఏడవ స్థానంలో ఉండగా, %ఖఖ% , బ్రెజిల్ వరుసగా ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో ఉన్నాయి. ఒక్కో సైబర్ క్రైమ్ కేటగిరీ కింద టాప్ టెన్ దేశాల్లో మొదటి ఆరు దేశాలు ఒక మోస్తారు స్థాయి సైబర్ క్రైమ్ రకాల్లో ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మిగతా దేశాలు మాత్రం అటు హైటెక్, ఇటు లోటెక్ నేరాల్లోను దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ఇదిలా ఉంటే భారత్ లో కూడా సైబర్ నేరాలు జరుగుతున్నాయి. మన దేశం సమతుల్య హబ్ గా ఉంది. ఇక్కడ ఓ మోస్తారు స్థాయి సాంకేతిక నేరాలు చోటు చేసుకున్నాయి. రొమేనియా ,యూకే లో మాత్రం హైటెక్, లోటెక్ నేరాలు జరుగుతున్నాయి.

## వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

మొదటి పేజీ తరువాయి...

వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కేటీఆర్, హరీశ్‌రావు సేకరించి ఓ నిర్ణయానికి వచ్చారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ టికెట్ ను తాటి కొండ రాజయ్య కూడా ఆశించారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు కూడా వెళ్లారు. రాజయ్యకు టికెట్ కన్ఫర్మ్ అని అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో సుధీర్ కుమార్ ను కన్ఫర్మ్ చేసి ట్విస్ట్ ఇచ్చారు కేసీఆర్. వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి కడియం కావ్య పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి ఆరూరి రమేష్ పోటీచేస్తున్నారు.





## కేసీఆర్ పనిపట్టేందుకు తుపాకీ రెడీ

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నలు సంధించగా రేవంత్ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమం రేపు (శనివారం) ప్రసారం అవుతుండగా తాజాగా ఆసక్తికరమైన టీజర్ విడుదల చేసారు. ఇందులో రేవంత్ పంచ్ డైలాగ్స్ తెలంగాణ ప్రజలు మరీముఖ్యంగా కాంగ్రెస్ శ్రేణులకు ఆకట్టుకుంటున్నాయి. గతంలో కేసీఆర్ జైలుకు పంపాడనే ఇప్పుడు ప్రతీకారం తీర్చుకుంటున్నారా? అని వ్యాఖ్యాత అడగ్గా... అసలు తాను ఇంకా ప్రతీకారం తీర్చుకోవడమే ప్రారంభించలేదని సీఎం రేవంత్ తెలిపారు. ఇప్పటివరకు జరిగింది కేవలం టీజర్ మాత్రమే... ఇంకా సినిమా మిగిలేవుంది అనేలా రేవంత్ కామెంట్స్ వున్నాయి. అంటే రానున్న రోజుల్లో కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీలను దెబ్బతీసేందుకు సంచలన నిర్ణయాలు వుంటాయని రేవంత్ మాటలను బట్టి అర్థమవుతుంది. కేసీఆర్ పై ప్రతీకారం తీర్చుకోడానికి ఏం చేయనున్నారో పూర్తిగా ప్రసారమయ్యే ఆప్ కీ అదాలత్ లో రేవంత్ చెబుతారేమో చూడాలి. ఇక ఈ కార్యక్రమంలో బాలయ్య బాబు స్టైల్లో మరో మాస్ డైలాగ్ కూడా పేల్చాడు సీఎం రేవంత్. అసెంబ్లీ ఎన్నికల ఫలితం ఎలావున్నా లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతుందని... ఇన్నిరోజులు మౌనంగా వున్న సింహం(కేసీఆర్) బయటకు వచ్చిందని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారని వ్యాఖ్యాత రజత్ శర్మ గుర్తుచేసారు. వెంటనే సింహాన్ని ఎదిరించేందుకు తనవద్ద తుపాకీ రెడీగా వుంది... ఒక్క తూటాతో పని అయిపోతుందని రేవంత్ అన్నారు. తాను కూడా పిల్లులు, కుక్కలను కొట్టను... కొడితే పులే... రమ్మనండి చూసుకుందాం.. అంటూ తన స్టైల్లోనే ఘాటుగా సమాధానం ఇచ్చారు. తెలంగాణ ముఖ్యంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తొలిసారిగా జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. కోర్టు సెట్టింగ్, అతిథిని బోనులో కూర్చోబెట్టి విచారిస్తున్నట్లు సరికొత్త కాన్సెప్ట్ తో సాగే 'ఆప్ కీ అదాలత్' లో రేవంత్ పాల్గొన్నారు. రేపు (శనివారం) ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో కోసం అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ శ్రేణులే కాదు రాజకీయాలపై ఆసక్తి కలిగిన తెలంగాణ ప్రజలు కూడా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమం తర్వాత బిఆర్ఎస్ శ్రేణులు రేవంత్ పై ఎదురుదాడికి దిగే అవకాశాలున్నాయి. ఇటీవల హైదరాబాద్ లోక్ సభ బిజెపి అభ్యర్థి మాధవీలత కూడా ఆప్ కీ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ సొంత నియోజకవర్గం... ముస్లింల ప్రాబల్యం కలిగిన పాతబస్తీలో ఎలా ఆయనను ఎలా ఎదుర్కొనేది... అక్కడ ఎలా అభివృద్ధి చేసేది వివరించారు మాధవీలత. అంతేకాదు పాతబస్తీ ప్రజల జీవన పరిస్థితులు, మహిళల దుర్భర స్థితిని గురించి మాధవీలత దేశ ప్రజలకు వివరించారు. ఇలా ఆసక్తికరంగా సాగిన మాధవీలత ఇంటర్వ్యూను ప్రధాని నరేంద్ర మోదీ కూడా వీక్షించారంట... ఈ విషయాన్ని ఆయనే వెల్లడించారు. మాధవి లత చాలా బలంగా తన ఆలోచనల్ని వ్యక్తం చేశారంటూ ట్విట్టర్ వేదికన ప్రశంసించారు ప్రధాని. ప్రతి ఒక్కరూ ఈ ఎపిసోడ్ ని వీక్షించాలని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని ట్వీట్ తో దేశవ్యాప్తంగానే కాదు తెలుగు రాష్ట్రాల్లోనూ మాధవీలత, ఆప్ కీ అదాలత్ లో ఆమె మాటలు ఫేమర్ అయ్యాయి.

## తెలంగాణకు 8.5 ఏపీకి 5.5 టీఎంసీలు

మొదటి పేజీ తరువాయి...

కమిటీ కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో కేఆర్ఎంబీ త్రిసభ్య కమీటీ మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. మే నెలలో కేఆర్ఎంబీ మరోసారి ఈ కేటాయింపుల విషయంలో సమావేశం కావాలని నిర్ణయం తీసుకుంది. ఈ కేటాయింపులపై చర్చించేందుకు త్రిసభ్య కమిటీ హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ జలసౌధలో నిర్వహించారు. తమకు మరో ఐదు టీఎంసీల మిగులు ఉందని, తెలంగాణకు అదనంగా 7 టీఎంసీల నీటిని వినియోగించుకొందని ఏపీ ఈఎన్సీ పేర్కొంది. సాగర్ నుంచి వెంటనే తమకు రావాల్సిన 5 టీఎంసీల నీటిని ఇవ్వాలని ఏపీ డిమాండ్ చేసింది.



## దేశం బాగుండాలంటే మోడీని గెలిపించాలి

మొదటి పేజీ తరువాయి...

ఇస్తామని మోడీ చెప్పారన్నారు. పేదలకు ఎల్పీజీ సిలిండర్లు ఇస్తుంది మోడీనేనని ఆయన అన్నారు. పొదుపు సంఘాలకు డిపాజిట్లు లేకుండా 20 లక్షల లోన్లు ఇస్తున్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ తీసుకువచ్చి పేదలకు వైద్యాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. మోడీ వచ్చారు కాబట్టి అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరిగిందన్నారు. 500 వందల ఏళ్లుగా రాముడు గుడిసెలోనే ఉన్నాడని.. స్వాతంత్ర్యం వచ్చాక కూడా ఎవరు రాముడి గుడిని కట్టలేదన్నారు. మోడీ లేకపోతే దేశంలో అవినీతి, మజ్లిస్ గుండాయిజం, అరాచకాలు పెరుగుతాయని ఆయన అన్నారు. దేశం బాగుండాలంటే మోడీని గెలిపించాలన్నారు. గెలిపించాలని మిమ్మల్ని అందరిని కోరుతున్నామని ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మజ్లిస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు ఎవరు అభివృద్ధిని ఆపిన ఆగదు.. తాను అభివృద్ధి చేస్తానని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. కిషన్ రెడ్డి ఈ నెల 19న నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్ హాజరుకానున్నారు. ఈనెల 18న సాయంత్రం ఆయన హైదరాబాద్ కు రానున్నారు. కిషన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం.. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సమావేశంలో పాల్గొననున్నారు రాజ్?నాథ్ సింగ్. ఇదిలా ఉంటే.. ఈ నెల 21న రాష్ట్రానికి మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ రానున్నారు. మెదక్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గాల్లో యాదవ సంఘాలతో ఆయన భేటీ కానున్నారు. ఇదిలా ఉంటే.. కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా తన పేరును ప్రకటించిన నాటి నుంచే.. ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే తన నియోజకవర్గం మొత్తాన్ని ఓ దఫా చుట్టేశారు. కేంద్రంలో పదేళ్ల పాలనలో తాము చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇళ్లుళ్లు తిరుగుతున్నారు. అదే సమయంలో.. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పాలన వైఫల్యాలు, కాంగ్రెస్ హామీలను వివరిస్తూ ప్రజల ముందుకెళ్తున్నారు. దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న మోడీ వేవ్ తెలంగాణలో పార్టీకి గణనీయ స్థానాలు సాధించిపెడుతుందని కమలం శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పాలమూరు ఎంపీ స్థానం బిజెపి గెలుపు తథ్యం

మొదటి పేజీ తరువాయి...

మూడోసారి సంపూర్ణ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా పనిచేసే బూత్ స్థాయిలో ప్రతి ఓటర్ బిజెపికి ఓటు వేసే విధంగా ప్రజా ఆశీర్వాదంతో ఎక్కడికి వెళ్లినా ప్రజలు డీకే అరుణ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ మాట్లాడుతూ... ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బిజెపి ని గెలిపించడానికి ఉత్సాహం చూపుతున్నారన్నారు. జిల్లా అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేశానని పార్లమెంటు అభ్యర్థిగా గెలిపిస్తే భవిష్యత్తులో జిల్లాను మరింత అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి , ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి, బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె వి ఎల్ ఎన్ రాజు కొండయ్, బూత్ స్థాయి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న బూత్ స్థాయి పార్టీ శ్రేణులు


మహిళ నాయకురాళ్లు

# డాక్టర్ అంబేద్కర్ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి



డాక్టర్ అంబేద్కర్ జయంత్ ఉత్సవాలకు శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ ను ఆహ్వానిస్తున్న బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఉత్సవ కమిటీ



ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు



డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజులు ఆహ్వానిస్తున్న కమిటీ ప్రతినిధులు



ఉత్సవాలకు మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ను ఆహ్వానిస్తున్న బండ్లగూఢ మున్సిపల్ కార్పొరేషన్ జయంతి చాలా కమిటీ ప్రతినిధులు

## స్పీకర్ ప్రసాద్ కుమార్


బండ్లగూడ, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంత్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటి చైర్మన్ గంగని మహేందర్ మాదిగ, కమిటీ ప్రతినిధులు బంగారు పెంటయ్య , షాబాద్ యాదయ్య,కొండ సుమన్, నందీశ్వర్ లు తెలంగాణ శాసనసభ స్పీకర్ డాక్టర్ ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి రంజిత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ లను కలిసి ఆదివారం జరగనున్న డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ గంగని మహేందర్ మాదిగ మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని దళిత సంఘాలు, దళితులు, డాక్టర్ అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.




డాక్టర్ ఎస్ మల్లారెడ్డిని వడ్డేపల్లి రాజేశ్వరరావు

# బీజేపీ పార్టీ కన్వీనర్, కో కన్వీనర్లకు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు శుభాకాంక్షలు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం) మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కన్వీనర్ గా డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, కో - కన్వీనర్లు గా పద్మయ్య, ప్రసన్న కుమారీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం

**టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి..**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుంది..**

**సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్..**

**మాట ఇచ్చాం, చేసి చూపిస్తాం..అభివృదే ప్రధాన లక్ష్యం:**

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్..**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం) ప్రజా పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి పని చేస్తుందని టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి అన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నుండీ శుక్రవారం అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, నాయకులు పట్వారు శశిధర్, నవీన్ రెడ్డి, మాజర్, రూబీన్, శ్రీదేవి, లోకేష్ ఆధ్వర్యంలో శ్యామల, కె.దేవి, లలిత కుమారి, అన్నపూర్ణ, రోజా రాణి, మాలతి, పూర్ణిమ, రూప, లావణ్య, దివ్య, అన్నపూర్ణ లు టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ లు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్ గారు జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,జనరల్ సెక్రటరీ కృష్ణ ముదిరాజ్,నాయకులు మహిపల్ యాదవ్,సునీత ప్రభాకర్ రెడ్డి,మనెపల్లి సాంబశివరావు,డీసీసీ ఉపాధ్యక్షులు బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ కోమరగొని సురేష్ గౌడ్,కావూరి ప్రసాద్,యాదయ్య గౌడ్,హరి కిషన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యరాజన్,ఆశీల శివ కుమార్,విజేందర్ రెడ్డి,అమరెందర్ రెడ్డి,తిరుపతి,దినేష్ రాజ్,పోచయ్య,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు మైలార్ దేవుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మైలార్ దేవ్ పల్లి, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని అబ్దుల్లా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన అబ్దుల్లా నగర్ ,రాజీవ్ గాంధీ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



# ఘనంగా యువ నేత రినిష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రభాత ఉదయం) మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ కుమారుడు రెనిష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వారి నివాసంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, టీపీసీసీ మాజీ కార్యదర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మల్లికార్జున్ యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా డివిజన్ అధ్యక్షులు జోజమ్మ, మారుతీ, కృష్ణవేణి, రజిత, జ్యోతి, విజయ లక్ష్మి, రాధా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ యుగ పురుషుడు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి



గిరిజన బాలికలతో బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



వృద్ధులను కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చిత్రంలో రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్



గిరిజన మహిళలకు నమస్కరిస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## బిజెపి నిధులతో కేసీఆర్ సోకులు

శంషాబాద్, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) భారతదేశం కోసం బతుకుతున్న యుగ పురుషుడు నరేంద్ర మోడీ మాత్రమే అని చేవెళ్ల బిజెపి లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శంషాబాద్ మండలం లోని వివిధ గ్రామాల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ముచింతల్ గ్రామంలో ప్రజలనుద్దేశించి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. చైనా పాకిస్తాన్ లాంటి శత్రు దేశాల నుండి నరేంద్ర మోడీ దేశాన్ని రక్షిస్తున్నారని ఆయన చెప్పారు. మరో వైపు దేశంలోని నిరుపేదలందర్నీ అభివృద్ధి పథంలో తీసుకొస్తున్న ఘనత కూడా నరేంద్ర మోడీకే దక్కుతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ముందు దేశం ఆ తర్వాతే కుటుంబం అనే విధానం తో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన చెప్పారు. ఇక కేంద్రంలోని బిజెపి సర్కారు తెలంగాణ అభివృద్ధికి కోట్లాది రూపాయలను అందించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. అయితే ఆ నిధులతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ తన సోకులను జరుపుకున్నారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ నిర్మించానని చెప్పుకుంటున్న రైతు వేదికలు, వైకుంఠ ధామాలు, రోడ్లకు నిధులు మోడీ ప్రభుత్వం ఇచ్చిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. దేశం కోసం ఎంత చేసిన మోడీని మూడోసారి ప్రధాని పీఠంపై కూర్చో బెట్టాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపై ఉందన్నారు. శంషాబాద్ మండలంలోని ముచింతల, షాపూర్ తండా, మదనపల్లి కొత్త తండా, సంఘీగూడ, బురుజు గడ్డ తండా, శంకరాపూర్, చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ, హమీదుల్లా నగర్, పోశెట్టిగూడ, కొత్తగూడ, బహదూర్ గూడ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిజెపి నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల బిజెపి అధ్యక్షులు వెంకటయ్య ఉపాధ్యక్షులు మహేందర్ సర్పంచ్ సుజాత, పార్టీ నాయకులు కందాల రాజు, కారుకొండ ప్రదీప్, గండు రాజు, కందాల పండు, కావలి జీవన్, లక్ష్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, కంద శ్రీను, ప్రశాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాదంతో నా గెలుపు ఖాయం

## బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**శంషాబాద్ మండలంలో ప్రజలు బిజెపికి ప్రజలు బ్రహ్మరథం**

శంషాబాద్, ఏప్రిల్ 12(ప్రభాత ఉదయం) ప్రజా ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో నా గెలుపు ఖాయమని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శంషాబాద్ మండలంలో భారతీయ జనతా పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థిహొకొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శంకరాపురం , చిన్న గోల్కొండ గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ , బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. ప్రచారంలో ప్రజాభిమానం చూస్తుంటే లోక్ సభ ఎన్నికలలో భారీ మెజారిటీ తో తాను విజయం సాధించబోతునట్లు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ పి మల్లేష్ యాదవ్ , బిజెపి నాయకులు మహాలింగం గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, కాడెం సుధాకర్ , సోల్కర్ రెడ్డి,జగన్ , విజయ్ కుమార్ ,కొంగల్ల నవీన్ ,హరికిషన్ జి , సందీప్ ముదిరాజ్, సాయి యాదవ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రచారంలో ప్రసంగిస్తున్న చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.